'ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు శుభాకాంక్షలు'

నవతెలంగాణ-బొమ్మలరామారం



ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా మండలంలోని పిల్లిగుండ్ల తండా చెందిన పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంలోనూ కాంగ్రెస్ పార్టీ ఏర్పడి నూతనంగా ఎమ్మెల్యే పదవి బాధ్యతలు చేపట్టినందుకు గిరిజన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ నరేందర్ నాయక్ ,దేవేందర్ నాయక్ ,గబ్బర్ సింగ్ గోవింద్ నాయక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ రీజియన్
మంగళవారం | డిసెంబర్ 12,2023 | www.navatelangana.com

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-మోతె



మాజీ నల్లగొండ ఎంపీ, నీటిపారుదల సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులతో మండలపరిధిలోని రావిపహాడ్ గ్రామంలో సోమవారం రూ.5లక్షలవ్యయంతో జెడ్పీటీసీ పందిళ్ళపల్లి పుల్లారావు సీసీరోడ్డు నిర్మాణపనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్యాములేటి కోటేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్యారెంటీలపైనే ఆశలు..!

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను ఇచ్చింది. పదవి చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలత సంతకం 6 గ్యారెంటీల పైనే పెట్టారు. వంద రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఇందులో రెండు పథకాలు అమల్లోకి తెచ్చారు. ఇందులో మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు బీమా సౌకర్యం అమలు చేస్తుంది. ఇంకా రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, గృహజ్యోతి లాంటి పథకాలు అమలు కావాల్సి ఉంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో ఈ పథకం అమలైతే నెలకు 787 కోట్ల రూపాయల అదనపు భారం పడనుంది. అదే ఏడాదికి సుమారు పదివేల కోట్ల రూపాయల వరకు చెల్లించాల్సి ఉంటుంది.



- పథకాల అమలుకు భారీగా నిధులు అవసరం
- వంద రోజుల్లో అమలు చేస్తామన్న ప్రభుత్వం
- ఉమ్మడి జిల్లాలో నెలకు 787 కోట్లుపైగా అదనపు భారం
- ఏటా 9,350 కోట్లకు పైనే.....

నవతెలంగాణ- మిర్యాలగూడ

నల్గొండ జిల్లాలో ఆరు గ్యారెంటీల పథకం అమలైతే నెలకు రూ.425 కోట్లకు పైగా అదనపు భారం పడుతుంది. అదే ఏటా సుమారు రూ.5వేల కోట్లకుపైనే చెల్లించాల్సి ఉంటుంది.

రైతు భరోసా కింద...

ఈ పథకం కింద జిల్లాలో రైతులకు పెద్ద మొత్తంలో చెల్లించాల్సి వస్తుంది. జిల్లాలో 5,35,652 మంది రైతులకు గతంలో ఎకరాకు పదివేల రూపాయల చొప్పున 1,234 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుంది. దాన్ని ఇప్పుడు 15 వేలకు పెంచడం వల్ల 3702 కోట్ల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంటే 2,468 కోట్లు అదనంగా అవసరం కానుంది. జిల్లాలో 50 వేల మందికి వరకు కౌలు రైతులు ఉండగా వారికి ఏటా 15వేలు చొప్పున 75 కోట్ల అవసరం ఉంటుంది. లక్ష మంది వరకు ఉన్న వ్యవసాయ కూలీలకు ఏటా ఒక్కొక్కరికి 12వేల చొప్పున ఇవ్వాలంటే ఏటా రూ.120 కోట్ల వరకు అవసరం ఉంటుంది. ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తే ప్రతి సీజన్ కు సుమారు 25 కోట్ల పైగా చెల్లించాల్సి వస్తుంది.

మహాలక్ష్మి పథకం కింద....

జిల్లాలో పింఛను రాని 18 ఏళ్ల దాటిన మహిళలు సుమారు 5.26 లక్షల మంది ఉన్నారు. ఒక్కొక్క మహిళకు నెలకు 2500 చొప్పున ప్రతినెల 131 కోట్ల వరకు ప్రభుత్వం మహిళలకు చెల్లించాల్సి ఉంటుంది. జిల్లాలో 4,31,036 గ్యాస్ కలెక్షన్ ఉండగా ప్రతినెల 1.26 లక్షల సిలిండర్లు రి ఫిల్లింగ్ అవుతున్నాయి. అంటే సిలిండర్ 500 రూపాయలకే ఇస్తే ప్రతినెల 6.30 కోట్ల భారం ప్రభుత్వం పై పడుతుంది. జిల్లాలో దాదాపు పది లక్షల మంది మహిళలు ఉండగా ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పించడంతో ఆర్టీసీకి సగానికి పైగా ఆదాయం తగ్గిపోయింది.

పింఛన్ 4 వేలు చెల్లిస్తే....

జిల్లాలో మొత్తం2,11,012 మంది పింఛన్‌దారులు ఉన్నారు. వారికి ప్రస్తుతం నెలకు 2016 చొప్పున చెల్లిస్తున్నారు.దీనికి గాను 45 కోట్లు ఖర్చు అవుతుంది. 4 వేల చొప్పున అయితే అదనంగా మరో 45 కోట్లు అంటే మొత్తం 90 కోట్లు అవసరం ఉంది. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పది లక్షల వరకు ఉచిత బీమా సౌకర్యం కల్పించనున్నారు. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచిత బీమా సౌకర్యం అందించనున్నారు.

గృహ జ్యోతి పథకం...

200 యూనిట్లు ఉచిత విద్యుత్....

ప్రతి ఇంటికి 200 యూనిట్లు వరకు కరెంట్ సబ్సిడీ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. జిల్లాలో 5,58,297 గృహ విద్యుత్ కలెక్షన్లు ఉన్నాయి. 200 యూనిట్ లోపు విద్యుత్ వినియోగించే 4,26,859 కనెక్షన్లు ఉన్నాయి. ఒక్కొక్క యూనిట్‌కు 3 రూపాయల చొప్పున లెక్కించినా నెలకు రూ.25 కోట్లకు పైగా భారం పడనుంది.

ఇందిరమ్మ ఇండ్లు...

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద సొంత జాగా ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు, జాగ లేనివారికి జాగా తో పాటు ఐదు లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలంతో పాటు ఐదు లక్ష రూపాయలు ఇవ్వాలని నిర్ణయించారు. జిల్లాలో 94 వేల మంది డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇల్లు లేని వారి సంఖ్య దాదాపు రెండు లక్షల పై చిలుకు ఉంటుంది. వీరందరికీ విడతల వారీగా 5 లక్షల చొప్పున కోట్ల రూపాయల అవసరముంది.

యువ వికాసం...

యువ వికాసం పథకం కింద పదో తరగతి నుంచి పీజీ చదివే విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇవ్వాలి. జిల్లాలో వీరు సుమారు 50 వేల మందికి పైగా ఉన్నారు. ఒక్కొక్కరికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు కింద అందరికీ ఏటా రూ.25 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడం వల్ల కోట్ల రూపాయల అవసరం ఉంటుంది. వాటిలో టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ నియామకాలు కూడా పెద్ద ఎత్తున ఖర్చవుతుంది.

సూర్యాపేట జిల్లాలో...

సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయి. 6 గ్యారెంటీలు అమలు చేసినట్లయితే నెలకు రూ.242 కోట్లు అవసరం ఉండగా అదే ఏడాదికి రూ.2909 కోట్లు అవసరముంటుంది.

రైతు భరోసా కింద...

జిల్లాలో రెండు లక్షల 61 191 మంది రైతులు ఉండగా పాత ప్రభుత్వం వీరికి రెండు సీజన్లకు గాను సుమారు రూ.620 చెల్లించేది. దీనిని 15 వేలకు మార్చడంతో మరో 310 కోట్లు అదనపు భారం పడనుంది. ఇక కౌలు రైతులకు ఎకరాకు రూ.15000 ఇస్తామనడంతో అదనపు భారం పడుతుంది. వ్యవసాయ కూలీలకు ఏటా 12000 చొప్పున అందిస్తే రూ.60 కోట్ల భారం పడుతుంది. రైతు భరోసాలకు ఏటా రూ.410 కోట్లు అదనపు భారం తప్పదు.

గృహజ్యోతి కింద...

గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తే జిల్లాలో 5,08,182 విద్యుత్ కలెక్షన్లు ఉన్నాయి. ఇందులో 3,13,865 గృహ విద్యుత్ కలెక్షన్లు ఉన్నాయి. ఈ పథకం అమలుకు సంవత్సరానికి రూ.376.56 కోట్లు చెల్లించాలి.

ఇందిరమ్మ ఇండ్లు..

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారందరికీ ఇంటి స్థలం ఉంటే ఐదు లక్షలు చెల్లించనున్నారు స్థలం లేని వారికి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామని ప్రకటించింది ప్రస్తుతం జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం 1.60 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలో ఇల్లు లేని వారి సంఖ్య దాదాపు 2.50 లక్షల మంది ఉన్నారు. వీరికి స్థలం ఇచ్చి ఐదు లక్షల రూపాయలు చొప్పున ఇంటి నిర్మాణానికి ఇస్తే 125 కోట్ల అవసరం ఉంది. వీరితోపాటు ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయిస్తామన్నారు దీనికి 10 కోట్ల వరకు అవసరం ఉంటుంది అంటే మొత్తంగా 135 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది.

మహాలక్ష్మి పథకం...

ఈ పథకంలో భాగంగా మహిళలకు నెలకు 2500, గ్యాస్ సిలిండర్‌కు 500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాల్సి ఉంది. ఓటర్ జాబితా ప్రకారం జిల్లాలో 5.11 లక్షల మంది మహిళలు ఉన్నారు. వీరుల సుమారు 60వేల మంది వరకు వివిధ కేటగిరీలో పింఛను పొందుతున్నారు. మిగిలిన నాలుగు పాయింట్ ఆరు ఒకటి లక్షల మందికి నెలకు 2500 రూపాయల చెల్లిస్తే ప్రతి నెల జిల్లాలో 115.25 కోట్లు వరకు అవసరముంటుంది. జిల్లాలో 4,05,898 గ్యాస్ కలెక్షన్లు ఉండగా 500 రూపాయలకే గ్యాస్ ఇస్తే సుమారు 5 కోట్ల వరకు గ్యాస్ కంపెనీలకు చెల్లించాలి. మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణానికి సంవత్సరానికి 54 కోట్లు ఖర్చు చేయాలి. ప్రతి ఏటా దీనికిగాను ప్రతి ఏటా 1,497 కోట్లు అవసరం ఉంటుంది.పింఛన్ దారులు 1,52,735 మంది ఉండగా ఏటా 371 కోట్లు ఖర్చు అవుతుంది.

యువ వికాసం...

యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డులు అందించనున్నారు. అంతేకాక ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయాల్సి ఉంది జిల్లాలో 40 వేల మంది వరకు పదో తరగతి నుంచి పీజీ చదివే విద్యార్థులు ఉన్నారు. ఈ పథకం అమలుకు ఏటా దాదాపు 20 కోట్లు వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు 100 కోట్లు అవసరం కానున్నాయి .మొత్తంగా 120 కోట్లు వెచ్చించాలి.

చేయూత పథకం కింద...

చేయూత పథకం కింద సూర్యాపేట జిల్లాలో 1,52,735 మంది పింఛన్దారులు ఉన్నారు. దీనివల్ల 61 కోట్లు ఖర్చు అవుతుంది. అదనంగా 25 కోట్లు భారం పడుతుంది. సంవత్సరానికి 371 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది.

యాదాద్రి భువనగిరి జిల్లాలో...

యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉండగా ప్రతినెల సుమారు 120 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. అదే ఏడాదికి 1440 కోట్లు చెల్లించాల్సి వస్తుంది.

మాహ లక్ష్మి పథకం కింద..

జిల్లాలో మూడు లక్షల మందికి పైగా మహిళలు బస్సులో ప్రయాణం చేయడానికి అవకాశముంది. వీరితోపాటు ఎలాంటి పింఛన్లేని మహిళలు, 18 ఏండ్ల నుంచి పైబడిన మహిళలు సుమారు రెండు లక్షల మంది వరకు ఉంటారు. వీరికి 2500 రూపాయలు చొప్పున చెల్లిస్తే ప్రతినెల 50 కోట్ల వరకు భారం పడుతుంది. జిల్లాలో 3,11,415 కలెక్షన్ ఉండగా ప్రతినెల 90 వేల సిలిండర్లు రి ఫీలింగ్ అవుతున్నాయి. గ్యాస్ సిలిండర్కు 500 రూపాయలు సబ్సిడీ ఇవ్వడం వల్ల అదనంగా 4.50 కోట్లు భారం పడే అవకాశం ఉంది.

యువ వికాసం కింద...

యువ వికాసం కింద యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు లక్షల విద్యా భరోసా కార్డు అందించనున్నారు అంతేగాక ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయనున్నారు ప పదవ తరగతి నుండి పీజీ వరకు సుమారు 40వేల మంది విద్యార్థులు ఉన్నారు నాలు వేల ఒక మంది మాత్రమే ఎంప్లాయిమెంట్ కార్డు తీసుకుని ఉన్నారు వీరందరికీ ఐదు లక్షలు ఏటా 20 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది.

రైతు భరోసా...

రైతు భరోసా కింద ఎకరానికి 15000 రూపాయలు పెట్టుబడి సాయం అందించనున్నారు, గత ప్రభుత్వం ఎకరానికి 10వేలు చొప్పున 2,27,399 మందికి 212 కోట్ల అందించారు. అదే ఇప్పుడు 15వేలు చొప్పున చెల్లిస్తే సుమారు 378 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ లెక్క ఆధారంగా 106 కోట్ల భారం పడనుంది అదేవిధంగా జిల్లాలో 40 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. వీరికి ఏడాదికి ఎకరానికి 12వేలు చొప్పున చెల్లించాల్సి ఉండగా ఆ లెక్కన 42 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. ధాన్యాన్ని అమ్ముకున్న రైతులకు 500 రూపాయలు బోనస్ ప్రకటించగా ప్రతి సీజన్లో 500 కోట్ల వరకు చెల్లించాలి.

గృహ జ్యోతి కింద...

పేద కుటుంబాల్లో ఉచిత వెలుగులు అందించాలని ప్రభుత్వం గృహ జ్యోతి పథకం తీసుకొచ్చింది 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించింది. జిల్లాలో 431244 విద్యుత్ కలెక్షన్లు ఉన్నాయి 200 యూనిట్లు పరిధిలోకి 2,66,993 కలెక్షన్లు ఉన్నాయి. వీరికి ఉచిత విద్యుత్ అందిస్తే రూ. 10 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాపై భారం పడనుంది.

ఇందిరమ్మ ఇండ్లు....

జిల్లాలో 35వేల మంది డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు ఇల్లు లేని వారు మరో రెండు లక్షల పైచిలుకు ఉండే అవకాశం ఉంది. ఉద్యమకారులు జిల్లాలో 50 మంది వరకు ఉంటారు. వీరందరికీ ఐదు లక్షల రూపాయలు చొప్పున కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తుంది.

చేయుత పథకం కింద...

చేయూత పథకం కింద జిల్లాలో భారీగానే ఖర్చు చేయాల్సి వస్తుంది .జిల్లాలో మొత్తం 1.20 లక్షల మంది పింఛన్‌దారులు ఉన్నారు. విరిగి నెలకు 4000 రూపాయలు చొప్పున అందిస్తే ఇప్పుడు ఇచ్చే దానికంటే అదనంగా 23 కోట్ల రూపాయలు రచించాలి. అదేవిధంగా 216 942 మందికి 10 లక్షల చొప్పున ఆరోగ్యశ్రీ ఉచిత బీమా అందించనున్నారు.



రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

- కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం పంపిన సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక మూడు చట్టాలను రద్దు కోసం జరిగిన పోరాటంలో రైతు సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని, పోరాట విరమణ సమయంలో కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) ఆధ్వర్యంలో జాతీయ కమిటీ పిలుపుమేరకు నల్లగొండ జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రం పంపించారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దులలో 13 నెలల పాటు సాగిన చారిత్రాత్మక రైతుల పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేసిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ అగర్వాల్ 2021 డిసెంబర్ 9న సంయుక్త కిసాన్ మోర్చా కు రాతపూర్వకంగా రాసిచ్చిన ఒప్పందం ప్రకారం రైతు పోరాటానికి సంబంధించిన అన్ని కేసులను వెంటనే ఉపసంహరించు కునేందుకు యూపీ, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం కేంద్ర పాలిత ప్రాంతాల లోని దాని సంస్థలు ఉపసంహరించు కుంటాయని హామీ ఇచ్చారని తెలిపారు. 2023 నవంబర్ 29 న ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తెల్లవారుజామున రెండు గంటలకు యుద్వీర్ సింగ్ నుఅక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. 2023 డిసెంబర్ 7న అర్జున్ బలియాన్ ను నేపాల్ కు వెళ్లకుండా న్యూఢిల్లీ విమానాశ్రయంలో అడ్డుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కేసులు ఎత్తివేస్తామని హామీ ఇచ్చి నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తూ ఇబ్బందులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతు ఉద్యమకారులపై కేసులు బనాయించేందుకు కుట్ర పన్నిన ప్రతీకార ధోరణితో వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కందాల ప్రమీల, రైతు సంఘం జిల్లా కార్యదర్శుల కున్ రెడ్డి నాగిరెడ్డి, గురజా రామచంద్రయ్య, జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు, బండ శ్రీశైలం, వస్కుల మట్టయ్య, జక్కల నరసింహ, కుంభం కృష్ణారెడ్డి, దేవిరెడ్డి అశోక్ రెడ్డి, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యురాలు దండెంపల్లి సరోజ, జిల్లా సహాయ కార్యదర్శి మన్నెం బిక్షం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కుడుతాల భూపాల్, వస్కుల సైదమ్మ, డి. మోహన్, పి.కాశీ, బైరు సత్తయ్య, పాండరయ్య తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట చెప్పిన పెద్దాయన

- ఎంపీగా పోటీ చేసే ఆలోచన
- రాష్ట్ర ప్రభుత్వంలో చేరేది లేదు
- నోరు విప్పిన మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసే ఆలోచనలో ఉన్నానని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మనసులోని మాట చెప్పేశారు సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వెళ్లాక ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని చెప్పేశారు. తాను ప్రభుత్వంలో భాగస్వామ్యం కావాలని మంత్రి పదవి ఆశిస్తున్నట్టు వస్తున్న వార్తల్లో నిజం లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తాను సూచనలు సలహాలు ఇస్తానని ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం నడవాలని తాను కోరుకున్నట్టు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రజలు విలేకరులు కోరుతున్నారని అధిష్టానం ఆదేశిస్తే ఎంపీగా పోటీ చేసేందుకు ఆలోచన చేస్తానని చెప్పారు. ఎంపీగా పోటీ చేసే విషయంపై జానారెడ్డి నోరు విప్పడంతో ఇప్పటికే ఎంపీ టికెట్ కోసం ఆశిస్తున్న అతని కుమారుడు కుందూరు రఘువీర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి సూర్యాపేట నాయకుడు పటేల్ రమేష్ రెడ్డి పరిస్థితి ఏమిటని ప్రజల్లో చర్చ నెలకొంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా నుండి ఎంపీగా వ్యవహరించిన ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇద్దరు ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది మంత్రి పదవులు చేపట్టి ఎంపీ పదవులకు రాజీనామా చేశారు. 2024 ఏప్రిల్ లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్లు చెప్పడంతో జిల్లా వ్యాప్తంగా చర్చ అంశానియంగా మారింది. ఒకవేళ అవకాశం వస్తే జానారెడ్డి నల్గొండ ఎంపీగా పోటీ చేసే అవకాశం ఉంది. జిల్లాలో సీనియర్ నాయకుడు తో పాట పెద్దాయనగా పేరుపొందిన ఇతడు టికెట్ ఆశిస్తే తప్పనిసరిగా టికెట్ వస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తా

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



ప్రభుత్వం ఏర్పాటైన రెండో రోజే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి తొలి సంతకం ఆరు గ్యారంటీల పైననే చేశారని, అందరి సహకారంతో భువనగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళతామని భువనగిరి నియోజక వర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే తో కలిసి భువనగిరి బస్ స్టాండులో మహిళలకు, విద్యార్థినులకు ట్రాన్స్‌జెండర్లకు ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు చేయూత పథకాన్ని ప్రారంభిస్తూ బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి తొలి సంతకం చేసిన ఆరు గ్యారెంటీల పథకాలలో రెండో రోజే మహాలక్ష్మి, చేయూత రెండు గ్యారెంటీల మంచి కార్యక్రమాలను అమలు చేసుకున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రజలకు మేలు చేసే పథకమని, ఇందులో 1672 రకాల వైద్య సేవలు అందుతాయని తెలిపారు. భువనగిరి పట్టణంలో క్రీడల కోసం స్టేడియం త్వరలో ఏర్పాటు అవుతుందని, అలాగే రోడ్లు, బ్రిడ్జిలు, మౌళిక వసతులు, సాగునీటి కాల్వలను మెరుగుపరుస్తామన్నారు. జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ... జిల్లాలో మహాలక్ష్మి, చేయూత పథకాలను ప్రారంభించుకున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 5 లక్షల పరిమితిని రూ. 10 లక్షలకు పెంపుచేయడం జరిగిందన్నారు. జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ చిన్నా నాయక్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఆహార భద్రత కార్డు కలిగిన వారికి, వారి కుటుంబ సభ్యులకు వర్తిస్తుందని, ఆరోగ్య మిత్ర ద్వారా వీరికి వైద్య సలహాలు అందించనున్నట్టు తెలిపారు. భువనగిరి, చౌటుప్పల్, ఆలేరులో డయాలసిస్ సెంటర్లు సేవలందిస్తున్నాయని, 7973 మందికి ఇప్పటి వరకు సేవలందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి పి.అమరేందర్, జిల్లా పరిషత్ సిఇఓ కృష్ణారెడ్డి, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రెండుసార్లు ప్రారంభించిన పథకం

యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా కలెక్టర్ కే జండకే రెండు రోజుల క్రితం ఏరియా ఆసుపత్రి సమీపంలోనే ప్రారంభించారు. తిరిగి ఎమ్మెల్యే ఈ పథకాలను తిరిగి ప్రారంభించడం పట్ల ప్రజల ఆశ్చర్యపోయారు.

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలకు భద్రత కరువు

- సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న నేటికీ అధికారుల విచారణ లేదు
- కనీసవసతులు కల్పించలేని ఉన్నతాధికారులు

నవతెలంగాణ-తుంగతుర్తి



అర్ధరాత్రి కొందరు ఆకతాయిలు ఏకంగా అమ్మాయిల హాస్టల్లోకి ప్రవేశించి అసభ్యంగా ప్రవర్తిస్తూ సెల్‌ఫోన్ దొంగలించి పారిపోయిన సంఘటన మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగుచూసింది. మండలకేంద్రంలోని ఊరిచివరన ఉన్న కసూర్బాబాలికల పాఠశాలలో 90కు పైగా విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ క్రమంలో వారం రోజుల కింద అర్ధరాత్రి గుర్తుతెలియని ఆకతాయిలు బాలికలు నిద్రిస్తున్న హాస్టల్లోకి ప్రహరీ గోడ దూకి నిద్రిస్తున్న బాలికల దగ్గరికి వెళ్లడంతో అలికిడి విన్న బాలికలు భయంతో కేకలు వేయగా అక్కడే ఉన్న సెల్ ఫోన్ తీసుకొని పరారయ్యారు. ఇలాంటి సంఘటన గతంలో తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది. ఇంత జరుగుతున్న అధికారులు క్షేత్రస్థాయిలో విద్యార్థినీలకు సరైన రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పాఠశాల ప్రహరీ ఎత్తు తక్కువగా ఉండడంతో ఆకతాయిల పని సులువు అయింది. హాస్టల్లో రాత్రివేళలో ఉపాధ్యాయురాలు విధులలో ఉన్న ఆకతాయిలు లోపలికి ప్రవేశించారు. అంతేకాక పాఠశాలలో అనేక సమస్యలకు నిలయంగా మారింది. ముఖ్యంగా పాఠశాలలో సరైన లైట్లు,ఫ్యాన్లు సరిగా లేవు. ఉన్నతాధికారులు పాఠశాలలో సమస్యలున్న పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి..పాఠశాలలో సానిటేషన్ అధ్వానంగా ఉంది దీంతో విద్యార్థినిలు ఇబ్బందులకు గురవుతున్నారు. గదులకు ఏర్పాటుచేసిన తలుపులు చెదలు పట్టి శిథిలావస్థలో ఉన్నాయి. అంతేకాక విద్యార్థినిలకు హాస్టల్లో సరైన మౌలిక వసతులు, లేకపోవడంతో విద్యార్థినిలు అరకొర వసతుల మధ్య తమ చదివును కొనసాగిస్తున్నారు. పేరుకు మాత్రం సీసీకెమెరాలు ఏర్పాటు చేసిన అవి ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి. విద్యార్థుల చదువు రక్షణ చూడాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల ప్రహరీ గోడల ఎత్తు పెంచి పాఠశాలలో నెలకొన్న విద్యార్థుల యొక్క మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

కొందరు ఆకతాయిలు బాలికలు హాస్టల్‌లో ప్రవేశించాలి

పాఠశాల ప్రత్యేక అధికారిణి మౌనిక

తమ పాఠశాలలోని హాస్టల్లో వారం రోజుల కింద కొందరు ఆకతాయిలు అర్ధరాత్రి ప్రహరీ గోడ దూకి బాలికల హాస్టల్‌లో ప్రవేశించారు. దీంతో బాలికలు నిద్ర నుండి మేల్కొని అరవగా గదిలో ఉన్న సెల్‌ఫోన్ తీసుకొని పారిపోయారు.. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశాం.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | డిసెంబర్ 12. 2023 | www.navatelangana.com

సీనియర్ సిటిజన్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మునగాల

మండలపరిధిలోని నారాయణగూడెంలో సోమవారం సీనియర్ సిటిజన్ ఎన్నికను నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్ష ఉపాధ్యక్షులుగా పల్లె రామిరెడ్డి, గరిడేపల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి కొలుకులపల్లి సంజీవరావు,జాయింట్ కార్యదర్శి దాసరి వీరయ్య,కోశాధికారి అన్నెం పెదవీరారెడ్డి, కమిటీ మెంబర్ గోపిరెడ్డి ధనమ్మలు నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నరాల రుక్మారావు,శ్రీనివాస రావు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ లబ్దిదారులు ఈ కేవైసీ చేయించుకోవాలి

- శ్రీ ఆంజనేయ ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తీగల గిరిధర్‌రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్



ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ తీసుకున్న లబ్దిదారులు తమ ఆధార్ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవలని శ్రీ ఆంజనేయ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తీగల గిరిధర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్‌కార్డుతో పాటు గ్యాస్ లింకు చేసి ఉన్న మొబైల్‌ను తప్పనిసరిగా తీసుకు రావాలన్నారు. మండలకేంద్రంలోని ఆంజనేయ ఇండెన్ గ్యాస్ ఆఫీస్‌లో చేయించుకోవాలని కోరారు.

ఇప్పటివరకు ఒక లెక్క.. ఇప్పటినుంచి మరోలెక్క

- పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం
- ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



రాజకీయాలకతీతంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేద్దామని, ఇప్పటి వరకు ఒక లెక్క ఇప్పటినుంచి మరో లెక్క అని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయావరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆమె మాట్లాడారు. ముందుగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ తుంగతుర్తి మీటింగ్‌లో మాట్లాడుతూ మున్సిపాలిటీ కోసం 25 కోట్లు కేటాయించామని, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు మొత్తం అయిపోయాయని, కానీ కలెక్టర్ వద్ద పెండింగ్‌లో ఉందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు.చాలా పనులు నిధులు లేక పనులు మధ్యలోనే ఆగిపోయాయని వివరించారు.మున్సిపాలిటీ నూతన భవనానికి సంబంధించిన ప్రతిపాదనలు, పలు సమస్యలను వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 18 వరకు అసెంబ్లీ ఉందన్నరు. ఒకసారి గెలిచిన తర్వాత మేము పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం అన్నారు.మా పనితీరు కూడా అదేవిధంగా ఉంటుందన్నారు టౌన్‌ని ఒక ఆర్కిటెక్‌గా ఈ ఐదు సంవత్సరాలు నాకు సహకరిస్తే టౌన్‌లో ఒక హిస్టరీ క్రియేట్ చేస్తానని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యేను మున్సిపల్ చైర్‌పర్సన్,మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, టీపీసీసీ డెలిగేట్స్ లక్ష్మీనారాయణరెడ్డి, ఎర్నేని వెంకటరత్నంబాబు, మాజీ సర్పంచ్ పార సీతయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు సిబ్బంది, పాల్గొన్నారు.

డివైడర్ అడ్డు తొలగింపుతో ప్రజలకు విముక్తి

- మాజీమంత్రి దామోదర్‌రెడ్డి
- ఆర్డీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలోని పాత జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన డివైడర్ మధ్యలో కొంతభాగం తొలగింపుతో ప్రజలకు ఇబ్బందులు తొలగిపోయాయని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పోలరాములు మిల్లు నుండి ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లే దారిలో అడ్డుగా ఉన్న డివైడర్ ని దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు తొలగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఆఫీస్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా ఎమ్మార్వో, శివాలయం, రాజీవ్‌నగర్ వరకు వెళ్లే ప్రజలు డివైడర్ అడ్డుతో చాలా ఇబ్బందులు పడ్డారని తెలిపారు.వారి కోరికతో పాటు మెయిన్ రోడ్డు వ్యాపారస్తుల విన్నపం మేరకు డివైడర్ అడ్డును తొలగించడం జరిగిందని పేర్కొన్నారు.కాగా మెయిన్‌రోడ్డు వెడల్పు అసంబద్ధంగా జరిగిందన్నారు. త్వరలోనే మెయిన్ రోడ్డు వ్యాపారస్తుల సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.కాగా ఇదే సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డికి డివైడర్ తొలగించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రజలు దామోదర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వోత్తమ్‌రెడ్డి, నాయకులు వేణారెడ్డి, పోతు భాస్కర్,కౌన్సిలర్లు బైరు శైలేందర్, కక్కిరేణి శీనివాస్, బాలుగౌడ్,పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ,అలేటి మాణిక్యం,శనగాని రాంబాబు గౌడ్,వై.ఎల్.ఎన్‌గౌడ్,గడ్డం వెంకన్నకుమ్మరి కుంట్ల వేణుగోపాల్, చెంచాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



నవతెలంగాణ-సూర్యాపేట

నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తొలి ఉద్యమకారులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రహరి రామరాజు అన్నారు. సోమవారం స్థానిక కిరాణా ఫ్యాన్సీ మర్చంట్‌లో జరిగిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీల పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమ కారులను తెలంగాణ స్వాతంత్ర సమరయోధులకు గుర్తించి గుర్తింపు కార్డులు అందజేయాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తెలంగాణ ఉద్యమ కారులకు గౌరవ భృతి, హెల్త్ కార్డు, ప్రతి ఉద్యమకాని కుటుంబానికి 250 చదరపు గజాల స్థలం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఉద్యమ కారులకు నామినేషన్ పోస్టు అందజేసి ఉద్యమకారులకు న్యాయం చేయాలని తెలిపారు. 1969 తొలి తెలంగాణ ఉద్యమ కారుల ఉద్యమం ఎంతో చారిత్రాత్మక మైనదని సుమారు 369 మంది పోలీస్ తూటాలకు మరణించారని చెప్పారు. మలి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధనలో ముందున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం త్యాగాలు చేసిన ఉద్యమ కారులను అందరినీ కలుపుకొని ఒక కమిటీ వేసి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు . జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కత్రం సీతారాం రెడ్డి ,దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వరరావు,శివాజీరెడ్డి,బంధు రుద్రమ్మ, చిత్రం భద్రమ్మ,కొత్త గురువయ్య ,పాలవరపు వెంకటేశ్వర్లు ,సుబ్బారెడ్డి ,అరుణారెడ్డి ,వెంకటేశ్వర్లు ముత్తినేని, వేమూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రాణం ఉన్నంతవరకు ప్రజల పక్షాన పోరాడుతా



- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రాణం ఉన్నంత వరక ప్రజల పక్షాన పోరాడుతా అని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చాను. వారిని కాపాడడంలో ముందుంటానని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల నిర్ణయాన్ని శిరసావహిస్తూ అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలలో,పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పల్ల నర్సిరెడ్డి, కొండా సైదయ్య, శీలం సైదులు, చందు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు కందికొండ సత్యనారాయణ, ఏలూరు వెంకటేశ్వరరావు, కస్తూరి నర్సయ్య కుక్కుడపు బాబు, గట్ల కోటేశ్వరరావు, పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గరిడేపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా కొండ సైదులుగౌడ్

నవతెలంగాణ-గరిడేపల్లి



గరిడేపల్లి ప్రెస్ క్లబ్ కమిటీని సోమవారం కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా కొండ సైదులుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా యల్లావుల వెంకటేష్‌యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. తనకు మూడోసారి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చినందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులుగా తాటికొండ లక్ష్మణ్, ముచ్చర్ల గోపాలకృష్ణ, మేకపోతుల వెంకటేశ్వర్లుగౌడ్, నట్టే కోటేశ్వరరావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కడారు వెంకటేశ్వర్లు, చాగంటి వీరయ్యకొలిపాక జగదీష్, రావుల వెంకన్న, వల్లపుదాసు జోష్ పాల్గొన్నారు.



హ్యాట్రిక్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బిషప్ దుర్గం ప్రభాకర్

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి వరుసగా మూడవసారి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించడం హర్షణీయమని జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్‌దుర్గం ప్రభాకర్ అన్నారు.సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చార్లెట్ హోం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్‌రాజు, చివ్వెంల మండలం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ.గుగులోత్ బాలాజీనాయక్, ఆత్మకూర్ (యస్) సీనియర్ పాస్టర్ రెవ. పుల్లారు బోయాజ్, రెవ.బానోత్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మామిడి రాములు మృతి బాధాకరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మామిడి రాములు మృతి బాధాకరమని మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.మండలపరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన మామిడి రాములు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి సోమవారం పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. నివాళులర్పించిన వారిలో జిల్లా నాయకులు మండాది నగేశ్,మామిడి అంజయ్య, మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, పీఏసీఎస్ చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, పొదిల నాగార్జున, గ్రామశాఖ అధ్యక్షులు నకిరేకంటి భార్గవ్, మీసాల లింగయ్య, సీనియర్ నాయకులు మైసయ్య, బాలమల్లు సైదులు, దొంతగాని సైదులు, ఎగ్గడి మురళి, రాంబాబు, నాగయ్య, మధు,రాజు, అశోక్, అచ్చయ్య, సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కొణతం చిన్నవెంకట్‌రెడ్డికి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-నేరేడుచర్ల



మున్సిపాలిటీ పరిధిలోని శివాలయంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఒకటో వార్డు కౌన్సిలర్ కొణతం చిన్న వెంకటరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ధర్మకర్త రాచకొండ రామకోటేశ్వరరావు ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో ఆలయంలో భక్తులు అధికంగా తరలివచ్చారు.ఈ సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆలయ పూజారి శివయ్యశాస్త్రి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొణతం సీతారాంరెడ్డి,భక్తులు గజ్జల కోటేశ్వరరావు, నమోజు శ్రీరాములు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తా

- ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు.సోమవారం పట్టణ పరిధిలోని తమ్మరబండపాలెం గ్రామంలో వేంచేసియున్న దేవల్ బాలాజీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని విశేషపూజలు జరిపించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో నా గెలుపునకు శ్రీనివాసుని కరుణాకటాక్ష వీక్షణములు కారణమని,ప్రజల విశ్వాసమే కారణమన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆళ్వార్‌దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 17 నుండి 2024 జనవరి 14 వరకు నిర్వహింపబోవు తిరుప్పావై ఉత్సవ సంబంధమైన ఫ్లెక్సీని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు చైర్మన్ ముడుంబై వేణుగోపాలాచార్యులు, స్థానాచార్యులు అర్చక భాగస్వామి ముడుంబై లక్ష్మణాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల సుదర్శనాచార్యులు, జగన్నాథాచార్యులు, రంగాచార్యులు,ఆలయ సిబ్బంది,పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు.సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలపరిధిలోని అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా సమన్వయంతో పనిచేసే ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో వచ్చే వినతులు స్వీకరించి వాటిని పరిష్కరించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు వాగ్దానాలలో రెండు వాగ్దానాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వర్తింపును అమలు చేస్తుందని, ఈవిషయాన్ని అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి,ఇన్‌చార్జి ఎంపీడీఓ లావణ్య, ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ నాగార్జున్‌రెడ్డి, సీసీబీ డైరెక్టర్ దొంగరివెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వరికోతను అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల



వరికోతను అడ్డుకుంటున్న నక్క సీతారాములు (లేట్)కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని నక్క వెంకన్న కుటుంబసభ్యులు ఆరోపించారు. సోమవారం ఐలాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నక్క వెంకన్న, మాట్లాడుతూ సర్వేనెంబర్ 214,216లో సుమారు 1.00 ఎకరం భూమిలో వరి పంట సాగు చేసుకున్నట్టు తెలిపారు.కోతకు వచ్చిన వరి పైరును కోసుకోకుండా, కోత మిషన్లు రాకుండా నక్క సీతారాములు (లేట్) భార్య పూలమ్మ, కుమారులు నక్క వీరస్వామి, లింగరాజు, కోడలు సుజాతలు తమపై దాడికి ప్రయత్నం చేస్తున్నారని, వారితో మా ప్రాణహాని ఉందని తెలిపారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కోసుకోకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, చొరవ తీసుకొని వరిపంట కోత కోసుకునే విధంగా సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నక్క కౌసల్య, శివరాజు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శివపార్వతుల కల్యాణం

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలోని తి పురాతన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం విశేష పూజలు భక్తజనుల సందోహం మధ్య జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మఠంల రామేశ్వర్ దాస్ అర్చక స్వాములు పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. దేవతామూర్తులకు, ప్రత్యేక ఆభరణాలతో అలంకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనులకు అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేశారు. తీర్థ, ప్రసాదాలు అందజేశారు.

పనులు అడ్డగించి భూ నిర్వాసితుల ఆందోళన

నవ తెలంగాణ-మర్రిగూడ



ప్రభుత్వం పూర్తి నష్ట పరిహారం చెల్లించకుండానే తమ భూముల్లో మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్నారని సోమవారం మర్రిగూడ మండలం చర్లగూడెం గ్రామానికి చెందిన భూనిర్వాసితులు తవ్వకాలు నిర్వహిస్తున్న వాహనాలను అడ్డుకొని ఆందోళన కార్యక్రమం చేపట్టారు.పరిహారం అందేదాకా కనీసం సాగు చేసుకునేందుకు వీలు లేకుండా గుంతలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం రోడ్డున పడిన నిర్వాసిత కుటుంబాలకు గోసను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పూర్తి నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే తమ భూముల్లో నుండి మట్టి ని తరలించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాగిళ్ల రాములు, నాగిళ్ల మారయ్య పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బొమ్మలరామారం



శాసనసభ ఎన్నికల్లో అధిక మెజార్టీతో ఆలేరు ఎమ్మెల్యేగా గెలుపొందిన బీర్ల ఐలయ్య గెలవడంతో శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ఆదివారం మొక్కులు తీర్చుకున్నట్టు మైసిరెడ్డిపల్లి కాంగ్రెస్ నాయకులు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ముడుపు కట్టామని గెలుపొందిన సందర్భంగా మొక్కు తీర్చుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉద్దేమరి వెంకటేష్,సీనియర్ నాయకులు సామల బాల్ రెడ్డి, తుంగని సత్తయ్య, దూసరి నరసింహ, తుంగని శంకరయ్య, పాల్గొనడం జరిగింది.

బస్సులను పునరుద్ధరించాలి

నవతెలంగాణ-గుండాల

నూనెగూడెం నుండి ఉప్పల్ వరకు గతంలో నడిపించిన యాదగిరిగుట్ట డిపో చెందిన ఆర్టీసీ బస్సులను కరోనా కారణంగా 2019 నుండి నిలిపివేశారని, వాటిని వెంటనే పునరుద్ధరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు.నూతనంగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని గ్రామ ప్రజలకు ప్రభుత్వ హామీ ఉపయోగపడాలంటే గతంలో నడిపించిన ఆర్టీసి బస్సులను పునరుద్ధరించాలని కోరారు.గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ప్రతి రోజు విద్యార్థులు,గర్భిణీ స్త్రీలు,వృద్ధులు ప్రైవేటు వాహనాలపై ఆధారపడి ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. గతంలో నూనెగూడెం నుండి భువనగిరి మీదుగా ఉప్పల్ వరకు రోజుకు రెండు ట్రిప్పులు నడిపించిన బస్సులను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మొదటి రోజే తన మార్కు చూపిన ఎమ్మెల్యే బీర్ల

- **ఆలేరు మండలంలో తొలి పర్యటన విజయవంతం**

నవతెలంగాణ-యాదగిరిగుట్ట





ఆలేరు నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన బీర్ల ఐలయ్య మొదటి రోజే పాలనలో తన మార్కు చూపెట్టారు.సోమవారం ఆయన ఆలేరులో పర్యటించి ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీల్లో రెండు గ్యారెంటీ అమలుకు గాను అవగాహన సమావేశం చేపట్టారు. అంతకుముందు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఐలయ్య తొలిసారి ఆలేరు రావడంతో ఆ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. డప్పు, కోలాటాలు ,బ్యాండ్ మోతలు ,పటాకుల చప్పులతో ర్యాలీ జోరుగా సాగింది.ఈ సందర్భంగా అభిమానులు భారీ గజమాలతో ఆయన్ను సన్మానించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి బడుగు బలహీన వర్గాలకు ఆయనే దిక్సూచి, నాలాంటి పేద వర్గాలు చట్టసభల్లో కూర్చున్నామంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమనే అర్థం వచ్చే విధంగా ఆయన ముందుకు సాగారు. అనంతరం ఆలేరు ప్రభుత్వాస్పత్రి దగ్గర జరిగిన సమావేశంలో కూడా మహిళలు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తన వద్దకు వచ్చి కలిసేందుకు,సెల్ఫీ దిగేందుకు పోటీపడ్డారు. ఐలయ్య ఏ ఒక్కరిని ఇబ్బంది పరచకుండా ఓపికగా అందరితో ఫొటోలు దిగి తను ఎంఎల్ ఏను అయిన సామాన్య ప్రజలకు అందుబాటు లో ఉంటాననే సందేశం తీసుకెళ్లే విధంగా వ్యవహరించారు. సమావేశంలో ఆయన ప్రసంగం కూడా ప్రజలను ఆకట్టుకుంది. ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటగా మాట్లాడుతున్నానని బెఱుకు లేకుండా ప్రజలకు ఏమైతే చెప్పాలనుకున్నాడో వారికి అర్థమయ్యే రీతిలో సూటిగా మాట్లాడారు.గత ప్రభుత్వాల పై విమర్శలు చేయకుండా తన ఔనత్యాన్ని కాపాడుకున్నారు.ఆరోగ్యశ్రీని ప్రారంభించిన దివంగత నేత రాజశేఖర్ రెడ్డిని గుర్తు చేశారు.దీంతోపాటు రోగులకు ఇబ్బంది రాకుండా చూడాలని అవసరమైతే తన సొంత డబ్బులు ఖర్చు చేయడానికి వెనుకాడనని మాట్లడి అధికారులు తమకు సహకరించి ప్రజలకు సేవ చేసే విధంగా వ్యవహరించాలని సుతిమెత్తగా హెచ్చరించారు. మహిళలకు ఉచిత ప్రయాణంలో భాగంగా ఆర్టీసీఅధికారులకు కూడా సూచనలు ఇచ్చారు. మహిళలు ఎక్కడ చెయ్యి ఎత్తినా బస్సు ఆపాలని ,కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి లాంటి మంచి పథకాలు తెచ్చిందని అధికారులు సహకరిస్తేనే పథకాలన్నీ విజయవంతమవుతాయని లేనిపక్షంలో ఇబ్బందులు తలెత్తాయని, కావున ముందే ప్రజా ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా కృషి చేయాలని విజ్ఞప్తితో కూడిన హెచ్చరిక కూడా జారీ చేశారు.ఏదేమైనా మొదటి రోజు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆటు ఆరోగ్యశ్రీ అవగాహనా సదస్సు ,ఇటు మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు కార్యక్రమాలను ప్రారంభించి ఆలేరు మండల పర్యటన ను విజయవంతంగా పూర్తి చేశారు.

డీసీఎం ఫల్టీ... తప్పిన ప్రాణనష్టం

నవతెలంగాణ-రామన్నపేట



ద్విచక్ర వాహనదారుని తప్పించిపోయి డీసీఎం ఫల్టీ కొట్టిన సంఘటన మండలంలోని భువనగిరి రోడ్డు లోని బోగారం రామన్నపేట సరిహద్దులో సోమవారం జరిగింది. పోలీసులు వాహనదారులు తెలిపిన విరాల ప్రకారం... సంత్రాల పండ్ల లోడుతో నాగపూర్ నుండి చెన్నై కి వెళుతున్న ఆదిలాబాద్‌కు చెందిన డీసీఎం బోగారం రామన్నపేట సరిహద్దుల్లోని భువనగిరి రోడ్డులో ఓవర్‌టేక్ చేస్తూ వెళుతున్నది. ఒక్కసారిగా ఎదురుగా ద్విచక్ర వాహనదారుడు వస్తుండడంతో అతన్ని తప్పించబోయి ఎడమవైపు తిప్పుతూ సడన్ బ్రేక్ కొట్టాడు. దీంతో డీసీఎం ఫల్టీ కొట్టి ఎడమ పక్క రోడ్డులోని చెట్లల్లో పడిపోయింది. అందులో ఉన్న డ్రైవర్, సహాయకుడు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై లక్ష్మయ్య హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అందులోని సంత్రాల పండ్లను ఎవరు తీసుకెళ్లకుండా పోలీసులు రక్షణ ఏర్పాట్లనుచేసి వాహన యజమానులను పిలిపించి పండ్లను వేరే వాహనంలోనికి లోడుచేసి తరలించారు.

గుర్రపు డెక్క ఆకు తొలగింపు

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని మక్తానంతారం, బ్రాహ్మణపల్లి, ఎర్రబెట్టి తండా, రాయపాడు, గ్రామాలకు చెందిన రైతుల వినతి మేరకు బునాది గాని కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకును కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ సొంత నిధులతో ఆదివారం నుండి యంత్రాల సహాయంతో తొలగించారు. దీంతో ఆయా గ్రామాలకు కాలువ నీరు రావడంతో రైతులు ఆంజనేయులు కు కృతజ్ఞతలు తెలిపారు..

మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్**

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్, భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కోరారు. సోమవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్య బీమా పథకాన్ని ప్రారంభించడానికి వచ్చిన సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికై తొలి సారి భువనగిరికి వచ్చిన శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని శాలువా మరియు పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులతో పాటు అని రంగాల కార్మికుల వేతనాలు పెంచే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్ మెడికల్ కాంటాక్ట్ కార్మికులు గుండు వాణి, రాచకొండ పుష్ప, అండాలు, సుగుణ, కృష్ణవేణి, సోమ నరసయ్య, స్వప్న, మహేందర్, భారతమ్మ పాల్గొన్నారు.

సర్పంచ్ అరుణ అశోక్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం : ఎంపీటీసీ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

సర్పంచ్ అరుణ అశోక్ రెడ్డి, అశోక్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రాంరెడ్డి, రాం రెడ్డి అన్నారు. సోమవారం, యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాచారం సర్పంచ్ అరుణ అశోక్ రెడ్డి, అశోక్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీని వదిలి బీఆర్ఎస్‌లో చేరినప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలం సుమారు 50 మంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, ఎంపీపీ చీర శ్రీశైలంల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచి బీఆర్ఎస్ పార్టీలోకి ఎందుకు చేరినవ్, ఇంత కష్టపడి మేము గెలిపించుకుంటే అని నిలదీసినందుకు అశోక్ రెడ్డి చెప్పు రామన్న నాకు డబ్బులు ఇచ్చిండు, ఇప్పుడున్న పరిస్థితులలో ఈ సందర్భంగా నేను పార్టీ మారకపోతే నాకు బతికే లేదు, నా కుటుంబమే నడవదు అన్నారని తెలిపారు. ఉపసర్పంచ్ కూడా తమను దుర్భాషలాడారన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాచారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నిలుగొండ వెంకటయ్య, యూత్ అధ్యక్షులు వైద్యుల ప్రకాష్, నాయకులు దడిగే ఇస్తారి, దడిగే చంద్రమౌళి, కాయితి కొండల్ రెడ్డి, బర్మా చంద్రయ్య, వంచ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం మొదటిసారి ఆలయ పట్టణానికి రావడంతో టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ ఆలేరు అధ్యక్షుడు ఎండీ ఖలీల్ , ప్రధాన కార్యదర్శి కటకం రాజు, ఉపాధ్యక్షుడు యేలగందుల యాకూబ్ స్వామి, కోశాధికారి భోగ వెంకటాచలం,సహాయ కార్యదర్శి ,రాచర్ల నర్సింహులు,సలహాదారులు వెంపటి నర్సయ్య,వేంపటి రమేష్, సభ్యులు అయిలి వెంకటేష్,రచ్చ రాము,బాల్నే దామోదర్,మనోహర్, నజీర్,రచ్చ శ్రీనివాస్,రఘు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయంలో సోమవారం, ఆలేరు ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య ప్రమాణస్వీకారం చేసి యాదగిరిగుట్టకు తొలిసారి వచ్చిన ఆయన కు బీర్ల నివాసంలో ఎంపిటిసి విజయ వీరయ్య అభినందనలు తెలిపి, సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, వీరయ్య, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఐలయ్యకుఅభినందనలు తెలిపిన సర్పంచ్ లక్ష్మీ నరసయ్య



బొమ్మలరామారం : ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య భారీ మెజారిటీతో విజయం సాధించి ఎమ్మెల్యే గా ఎన్నికైన సందర్భంగా యాదగిరిగుట్టలో వారి నివాసంలో బొమ్మలరామారం మండలం పెద్దపర్వతాపురం గ్రామ సర్పంచ్ లక్ష్మీ నరసయ్య ఎమ్మెల్యే కు పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ...గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని,ముందుందు మీరు మరిన్ని పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-బీబీనగర్



ద్విచక్ర వాహనదారులకు సోమవారం నాడు మండలంలోని గూడూరు టోల్ ప్లాజా వద్ద బీబీనగర్ ఎస్సై యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో భాగంగా వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా వాహనాలకు నెంబర్ ప్లేట్ సరిగా లేక వాహనాలపై ఉన్న చలాన్సు లను గుర్తించి తక్షణమే పరిష్కరించారు. వాహనాలకు సరియైన రీతిలో నెంబర్ ప్లేట్లు ఉంచాలని అన్నారు. అలా లేని వాహనాలను పోలీసులు గుర్తించి తక్షణమే సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. దాంతోపాటు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు.



హోరాహోరీగా గురుకుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

నవతెలంగాణ -రాజపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2023-2024 సంవత్సరానికి సంబంధించిన 9వ రాష్ట స్థాయి స్పోర్ట్స్ మీట్ రాష్ట్రవ్యాప్తంగా 4 వేదికల్లో ఈనెల 9 నుండి 12తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రాజాపేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మూడో రోజు వివిధ పాఠశాలల నుండి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కబడ్డీ ఫైనల్ అండర్ 19 ఇయర్స్ విభాగంలో సింగూరి జట్టు పై లింగాల జట్టు విజయం సాధించింది. కబడ్డీ అండర్ 17 ఇయర్స్ ఫైనల్ లో మంథని జట్టు పై మునుగోడు జట్టు విజయం సాధించింది. కబడ్డీ అండర్ 14 ఇయర్స్ ఫైనల్ లో మణుగూరు జట్టు పై విపనగన్ల జట్టు విజయం సాధించింది. ఫైనల్ వాలీబాల్ అండర్ 17 ఇయర్స్ ఫైనల్ లో సిరిపూర్ జట్టు పై సింగూరు జట్టు విజయం సాధించింది. బాల్ బ్యాడ్మింటన్ అండర్ 17 ఇయర్స్ ఫైనల్ నల్లవాగు జట్టు పై మునుగోడు జట్టు విజయం సాధించింది. బాల్ బ్యాడ్మింటన్ అండర్ 19 ఇయర్స్ ఫైనల్ మిర్యాలగూడ జట్టు పై పరిగి జట్టు విజయం సాధించింది.ఈరోజు జరుగుతున్న క్రీడలను యాదాద్రి ప్రాంతీయ సమన్వయ అధికారిని ఎస్.రజిని మరియు యాదాద్రి జిల్లా సమన్వయ అధికారి శ్రీరామ్ శ్రీనివాస్,స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్ నరసింహచారి ఏడు విభాగాలలో అనగా కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్,టెన్నికాయిట్ క్యారమ్స్ మరియు చెస్ క్రీడలను పర్యవేక్షించారు.ఈ క్రీడలు ఓవరల్ ఇన్‌చార్జ్ ఉదయ్ భాస్కర్ ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ పర్యవేక్షణలో వివిధ విభాగాలలో క్రీడలను నిర్వహిస్తున్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆలేర్ పట్టణంలో షాదీఖానా ఫంక్షన్ హాల్ వద్ద, ఆలేర్ రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ, పట్టణంలో పేరుకుపోయిన ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారంఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. ఆలేరులోని ప్రధాన సమస్యలు ఐన ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం, 100 పడకల హాస్పిటల్, పెద్దబాబుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. శాసనసభ్యులుగా ఆలేరు పట్టణానికి మొదటిసారి బీర్ల ఐలయ్య రావడంతో రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపునూరి వీరేశం ,కో-కన్వీనర్లు ఎండి సలీం, రాచకొండ జనార్ధన్, చెక్కా వెంకటేష్, మెజారి కుమార్, కెమిడీ ఉప్పలయ్య ,పద్మ సుదర్శన్ ,బి ఆంజనేయులు , కల్లెపు అడవయ్య, నమిలే అంజిబాబు ,గార నరేష్ , తుంగ కుమార్, జూకంటి పౌలు ,సముద్రాల సత్యం ,బాంబే రవి, కామెడీకార్ అశోక్ ,వేటి కృష్ణా, హయిత వెంకటేష్, ఎండి కురిశిద్ పాషా, మంచన మల్లేశం,యేలుగల కుమార్ స్వామి, చింతకింది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి కోరారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 12 ఫిర్యాదులను జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి స్వీకరించారు. రెవిన్యూ శాఖ 9, పోలీసు శాఖ, ఉపాధి కల్పన శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఒక్కొక్కటి ఉన్నాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టరు శేఖర్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు నాగేశ్వరాచారి, రామ్మూర్తి ఫిర్యాదులను స్వీకరించారు.

యాదాద్రి నర్సన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే బీర్లఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం లక్ష్మీనరసింహస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి ఆశీర్వచనం చేశారు.అనంతరం దేవస్థానం ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు రఘు,సూపర్డెంట్ రాజన్ బాబులు ఎమ్మెల్యేకు లక్ష్మీనరసింహస్వామి చిత్రపటాన్ని,ప్రసాదాల్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు ,కాంగ్రెస్ నాయకులు బీర్ల శంకర్ ,దుంబాల వెంకటరెడ్డి ,ముఖ్యర్ల మల్లేష్ బందరపు బిక్షపతి, శిఖ ఉపేందర్,గడ్డమిది మాధవులు,గుండ్లపల్లి ముత్యాలు,పన్నీర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి అభినందనలు తెలిపిన ఆంజనేయులు

నవతెలంగాణ-బీబీనగర్

తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన కొండ సురేఖ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ సోమారం నాడు మంత్రి చాంబర్లో కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మంత్రిగా భాగస్వాములు అవుతున్నందున హర్షణీయమని ఆయన అన్నారు. అలాగే పిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న, తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు యాష్కి గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్పొరేషన్ పదవుల్లో

మహిళా కాంగ్రెస్ సభ్యులకు ప్రాధాన్యత కల్పించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ కష్టాలలో ఉన్నప్పుడు, మహిళా కాంగ్రెస్ కమిటీ శక్తివంచన లేకుండా పనిచేసిందని, రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్ పదవులలో మహిళా కాంగ్రెస్ సభ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు. సోమవారం పట్టణంలో రహదారి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్టేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు 33 జిల్లాల ప్రెసిడెంట్లు .స్టేట్ ఆఫీసు బేరర్స్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడ్డారన్నారు.కమిటీ మెంబర్స్ గా అర్హత తగ్గట్టుగా పదవులు ఇయ్యాలని, మగవారికి కాకుండా మహిళలకు కూడా పెద్ద ఎత్తున కార్పొరేషన్ చైర్ పర్సన్స్ గా అవకాశం కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సునీత, సమంత, మండల పార్టీ అధ్యక్షురాలు దీప,పట్టణ అధ్యక్షురాలు అనిత ,సిద్ధి లక్ష్మి , శ్రీ లత, దూడల అనీత, యాట జయ, భానుమతి,రమ్య పాల్గొన్నారు.

ఎస్టీ సెల్ అధ్యక్షునిగా క్రాంతినాయక్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండేం సంజీవ్ రెడ్డి సమక్షంలో సోమవారం ఎస్టీసెల్ మండల అధ్యక్షునిగా కేదావత్ క్రాంతి నాయక్‌ను నియమిస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ గంధ మల్ల అశోక్, ఆ పార్టీ గుండ్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు దూసరి అంజయ్య ,మండల కార్యనిర్వాక అధ్యక్షులు దూసర మురళి ,శివ లాల్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్ నాయక్, కందిగడ్డ గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపసర్పంచ్ మాలోతు బోరిలాల్ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ గంగుల నాయక్ ,మాలోతు శ్రీనివాస్ నాయక్, బానోత్ కోమ్రా నాయక్, కేతావత్ కిషన్ నాయక్ ,కేతావత్ సోముల నాయక్ ,కేతావత్ కన్వర్లాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల తన నివాసంలో కాలు జారీ పడడంతో హైదరాబాద్ సోమాజిగూడ లోని యశోద ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స పొందుతుండగా ఆదివారం రాత్రి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పరామర్శించారు. కేసీఆర్ తనయుడు కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్, శ్రీనివాస్‌లను పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

కుంభం అనిల్ కుమార్‌ను కలిసిన న్యాయవాదులు

నవతెలంగాణ - భువనగిరి



కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని సోమవారం భువనగిరి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గోదా వెంకటేశ్వర్లు గౌడ్ లాయర్స్ కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజి అధ్యక్షుడు బి.హరినాథ్ గౌడ్ ,నిసంగి విద్యాసాగర్ , న్యాయవాదులు పాల్గొన్నారు .

సీఎం కేసీఆర్ కోలుకోవాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కోలుకోవాలని కోరుతూ భువనగిరి సాయిబాబా మందిరంలో సోమవారం తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నల్ల మాస రమేష్ గౌడ్, మాజీ టిఆర్ఎస్ ఉద్యమ మండల అధ్యక్షులు చందుపట్ల రాజేశ్వరరావు లు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన వారిలో ఉద్యమ నాయకులు మాజీ ఎంపిటిసి బింగి జంగయ్య , ఉద్యమకారులు కొల్లోజు వెంకటాచారి, మాజీ ఎంపిటిసి నల్లమల సత్యనారాయణ గౌడ్ , మాజీ సర్పంచ్ కొండోజు జంగా చారి, అందరు కలిసి భువనగిరి సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు చేసి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరారు.

కాంగ్రెస్ కార్యకర్తల అన్నదానం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

మండలంలోని చోల్లేరు గ్రామంలో ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు అన్నదానం నిర్వహించారు. చిన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎలక్షన్స్ లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు చోల్లేరు గ్రామం అత్యధిక మెజారిటీ ఇచ్చినందుకు కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు రుణపడి ఉంటారని అన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారం తో మన గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, పిఎసిఎస్ డైరెక్టర్ గడ్డమీది శ్రీనివాస్ గౌడ్, దొంతిసారం శ్రీరాములు, శంకర్, గడ్డమీద శ్రీనివాస్, కోక్కలకొండ క్రాంతి, కళ్లెం సాయిలు, చిన్నం రవి యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం డిసెంబర్ 12, 2023 www.navatelangana.com

డాన్ బోస్కో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణల-చండూరు



నల్గొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్ల సెయింట్ మేరీ సీబీస్ ఈ పాఠశాల మైదానంలో రాష్ట్రస్థాయి షుటింగ్ బాల్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలో డాన్ బోస్కో జూనియర్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు,జాతీయ స్థాయి పోటీకి అర్హత సాధించిన బాబుని,బెనెడిక్ట్ ,జినంత,ఉదయ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం భోపాల్ లో, జనవరిలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలో అర్హత పొందారు. ఈ సందర్భంగా కళాశాలలో కరస్పాండెంట్ ఫాథర్ రాజేష్, ప్రిన్సిపాల్ ఫాథర్ బాలశార విద్యార్థులను అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా గెలుపొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ , విద్యార్థులు పాల్గొన్నారు.

చింతపల్లి ఎస్సైని సర్వీసు నుంచి రిమూవ్ చేయాలి

నవతెలంగాణ-చింతపల్లి



ఎస్సై సతీష్‌రెడ్డి తీవ్రంగా కొట్టడం వల్లే పాలెంతండాకు చెందిన సూర్యానాయక్ మృతి చెందాడని,ఎస్సై 307, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే సర్వీసు నుంచి రిమూవ్ చేయాలని తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అజయ్ నాయక్ డిమాండ్ చేశారు.సోమవారం ఆయన మాట్లాడుతూ అమాయకులైనటువంటి గిరిజనులను పోలీసుల వేధింపుల వల్లనే చనిపోవడం జరుగుతుందని చట్టపరంగా తప్పు చేస్తే కోర్టుకు హాజరు పరచాల్సి ఉంటుందన్నారు.కానీ చట్టాన్ని తన చేతిలో తీసుకొని భౌతిక దాడులు చేయడం దారుణమన్నారు.. దీన్ని తెలంగాణ గిరిజన సమాఖ్య ఖండిస్తుందన్నారు.

18 ఏండ్లు నిండిన వారిని ఓటరు జాబితాలో నమోదు చేయాలి

- 1450 అంటే ఎక్కువగా
- ఓట్లు ఉంటే పోలింగ్
- కేంద్రాల పునర్వ్యవస్థీకరణ
- జనవరి 6న ముసాయిదా
- ఓటర్ జాబితా
- ఫిబ్రవరి 8న తుది జాబితా
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల
- అధికారి వికాస్ రాజ్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి చోటు కల్పిస్తూ ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు ధృవీకరణ, ఓటరు జాబితా తయారీ వంటి పలు అంశాలపై ఆయన సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు.ఓటరు జాబితా సవరణ 2024 కు ముందు పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు, ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా, అడ్రస్ ను, పోలింగ్ కేంద్రాల జిపిఎస్ ద్వారా క్యాప్చరింగ్, ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జాబితా చేపట్టిన సమాచారాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. 6 జనవరి 2024న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేసి, 22, జనవరి 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, 2, ఫిబ్రవరి 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, 8 ఫిబ్రవరి 2024న తుది ఓటరు జాబితా రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటు హక్కు పొందుతున్న వారి జాబితా ప్రత్యేకంగా రూపొందించాలని, అదే సమయంలో వివిధ వయసులో గల వారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా రూపకల్పన కీలకపాత్ర పోషిస్తుందని అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

అదికారులతో సమావేశమైన కలెక్టర్...

అనంతరం అధికారులకు తో సమావేశమైన జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలు రెండు కిలోమీటర్ల పరిధిలోనే ఉండాలన్నారు. ఈ విషయంలో ఎంపీడీవో, ఎమ్మార్వోలు,సర్వేయర్లు, ఎంపివోలు ఎన్నికల నిబంధనల మేరకు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాల వారీగా డిపిఓ, ల్యాండ్ సర్వే ఏడి తగు సహకారం అందించాలని ఆయన తెలిపారు. అన్ని మండలాల ఎంపీడీవోలకు తగు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ డివిజనల్ వారిగా ఆర్డీవోలు పర్యవేక్షిస్తూ తాసిల్దార్లకు తగు సూచనలు చేయాలని, అదేవిధంగా బిఎల్ఓల పనితీరును పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతిపాదనలు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈఓ లకు పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఆర్డీవోలు రవి, దామోదర్, ఏవో మోతిలాల్, ఎలక్షన్ డీటీ విజయ్, సూపర్ ఇంటెండెంట్ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య నాయక్ మృతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

- ఎస్సై పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున
- ఆన్లైన్‌లో ఎస్పీకి వినతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లా, చింతపల్లి మండల,పాలెం తండాకు చెందిన అన్నదమ్ముల భూమి తగాధాలో స్థానిక ఎస్సై సతీష్ రెడ్డి తలదూర్చి సూర్యా నాయక్ అనే గిరిజనుని కొట్టడంతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.భూ వివాదం లో ఎస్.ఐ తల దూర్చాడా.! సూర్యా నాయక్ ను ఏ సమయానికి పోలిస్టేషన్ కు తీసుకొచ్చారు.? ఎన్నిసార్లు అతడిని కొట్టారు.? స్టేషన్ నుండి హస్పిటల్ కు ఎవరు తీసుకువెళ్లారు. అటు పోలీస్టేషన్ సిబ్బందిని,ఇటు హస్పిటల్ కు సంబంధించిన డాక్టర్ల ను సమగ్రంగా విచారణ జరిపించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున జిల్లా ఎస్పీ అపూర్వరావును కోరారు. సూర్య నాయక్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ సోమవారం ఆన్లైన్లో ఎస్పీకి వినతిపత్రాన్ని పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో దళిత, గిరిజనులపై దాడులు అధికమయ్యాయని ఆవేదన చెందారు. విచారణ ను వేగవంతం చేసి ఎస్సై సతీష్ రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధిత కుటుంబానికి 20 లక్షల రూపాయల పరిహారం,ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ప్రభుత్వం ద్వారా మూడు ఎకరాల భూమి ఇప్పించాలని ఎస్పీని కోరారు.



మెడికల్ కాలేజీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్ కార్మికుల ఐదు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్లగొండ అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెలల పూర్తయి ఆరోనెల నడుస్తున్న నేటి కూడా వేతనాలు చెల్లించకుండా కార్మికులను తీవ్రఇబ్బందుల గురిచేస్తున్నారని ఆరోపించారు.కనీస వేతన చట్టం జీవో నెంబర్ 60 ప్రకారం 15,600 చెల్లించాల్సి ఉన్నప్పటికీ కేవలం 6000 మాత్రమే చెల్లిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. మెడికల్ కాలేజీ యాజమాన్యంపై, ప్రిన్సిపాల్ పై తక్షణమే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు వీ. లింగయ్య, కే. స్వర్ణ,విజయ, మమత, టీ. లక్ష్మి, అన్నపూర్ణ జి. మంగమ్మ సిహెచ్. అండాలు ఎం. కరుణ ఏ. కనకమహాలక్ష్మి చంద్రమ్మ ఆర్. కవిత ఎం. విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.



తరగతి గదిలోని విజ్ఞానం మానవ మనుగడకు ఉపయోగపడాలి

- ఆర్ సి ఓ అరుణకుమారి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞానం మానవ మనుగడకు ఉపయోగపడాలని సాంఘిక సంక్షేమ గురుకులాల ఆర్సిఓ హెచ్. అరుణకుమారి అన్నారు. జిల్లా కేంద్రంలోని గంధ వారి గూడెం లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో సోమవారం జోనల్ స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ సైన్స్ ఫెయిర్ కు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 7 జిల్లాల నుండి 57 పాఠశాలలు, కళాశాలల కు సంబంధించిన 228 మంది విద్యార్థులు 114 మంది ఉపాధ్యాయులు పాల్గొంటారని తెలిపారు.సైన్స్ ద్వారా భవిష్యత్తులో విద్యార్థులు ఇస్రో లో చక్కని సైంటిస్ట్ కావాలని పేర్కొన్నారు. సైన్స్ ఫెయిర్ కార్యక్రమం బుధవారం వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ పి. లలిత కుమారి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ ఫెయిర్ వేడుకలను ఆసరాగా చేసుకుని వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఆధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలి

- బొజ్జ చిన్న వెంకులు

నవతెలంగాణ-కేతపల్లి

కేతపల్లి మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు. సోమవారం కేతిపల్లి మండలం వివిధ గ్రామాలను కలుపుతూ నలగొండ నుంచి సూర్యాపేటకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ నల్గొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా చిన్న వెంకులు మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామాలకు బస్సు సౌకర్యం లేక



నలగొండ సూర్యాపేటకు విద్యార్థులు, ప్రజలు ప్రైవేటు వాహనాలకు చార్జీలు చెల్లించలేక తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. నల్లగొండ నుండి చందంపల్లి పజ్జూరు, వెంకటాద్రిపాలెం, ఇండ్లూరు వయ మామిడాల, గోదారిగూడెం, ఎల్లమ్మ గూడెం, చెరుకుపల్లి, తుంగతుర్తి, భీమారం, సూర్యాపేటకు, నల్లగొండ, నుండి నకిరేకల్, మూసి గురుకుల పాఠశాల, నోముల టేకులగూడెం బొప్పారం కాసానగోడు కొత్తపేట కేతపల్లి సూర్యాపేటకు, నల్లగొండ నుండి నకిరేకల్ ఇనుపాముల బండపాలెం కొండకింది గూడెం చెరుకుపల్లి తుంగతుర్తి ఉప్పలపాడు సూర్యాపేటకు బస్సులను నడపాలని కోరారు.ఈ ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు లక్కపాక రాజు మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య ఉన్నారు.

ఎవరి ఆధీనంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

- బోసిపోతున్న ఆఫీస్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎవరీ ఆధీనంలో ఉండాలని మేధావులు, ప్రజలు చర్చించుకుంటున్నారు.గత పక్షం రోజులుగా కార్యాలయంలో ఎవరు లేకపోవడంతో బోసిపోతున్నది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో మిర్యాలగూడ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి రెడ్డి విజయం సాధించగా ఓటమి చవి చూసిన ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు క్యాంపు కార్యాలయంలో ఉన్నారు. నవంబర్ 30న పోలింగ్ జరిగి డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరిగి ఫలితాలు మధ్యాహ్నం కల్లా రావడంతో ఔత్సాహికుల ఆర్భాటం, కోపంతో ఎమ్మెల్యే కాంపు కార్యాలయం ముందు బాణాసంచా కాల్చగా, మాజీ ఎమ్మెల్యే పై కోపం తో కొంతమంది కార్యాలయంలోకి చొరబడి అప్పటి సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని తీసుకొచ్చి రోడ్డుపై ధ్వంసం చేశారు. ఇటీవల మరణించిన లాయర్ భార్య వచ్చి శాపనార్థాలు పెట్టారు.క్యాంపు కార్యాలయం ఖాళీ చేయకపోవడం, ప్రభుత్వ కార్యాలయం కాదని వారంతా ఇలా చేశారా లేక ఎందుకు అలా చేశారని విజ్ఞులు ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే ఒక అధికారి, ఆయన కింద మినిస్టీరియల్ సిబ్బంది వుండాలి. అలా కాకుండా అప్పటి ఎమ్మెల్యే నియమించిన సిబ్బంది ఉండడం ఆయన ఓడిపోగానే వీరు కూడా కార్యాలయంకు సంబంధం లేనట్లు ఉండడం అప్పటి ప్రభుత్వ విధానం సరికాదని కొల్లూరు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మీ,షాదీముబారక్, దళితబంధు, బీసీబంధు దరఖాస్తులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఆయా ప్రభుత్వ శాఖలకు పంపించారు. కార్యాలయ పనులను పీఏ, ఒక కంప్యూటర్ ఆపరేటర్ చేసేవారు. పనిభారం ఎక్కువగా ఉండే. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల నిర్వహణ బాధ్యతలను ఆర్డీఓకు గాని, తహసీల్దార్‌కు గాని, ఎంపీడీఓలకు ఇచ్చి ఉంటే బాగుంటుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఉన్న ఎమ్మెల్యేదేనన్న భావన రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పలువురులు పేర్కొంటున్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-శాలిగౌరారం



సెక్రటేరియట్లో రోడ్ల భవనాలు, సినిమా ఆటోగ్రాఫి శాఖ మంత్రి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని సోమవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

'సూర్య మృతితో నాకు సంబంధం లేదు'

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని పోలేపల్లి రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని పాలెంతండాకు చెందిన సూర్య మృతితో నాకు సంబంధం లేదని చింతపల్లి ఎస్సై సతీష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.వారి కుటుంబసభ్యుల మధ్య ఉన్న గొడవ కారణంగా విచారణ కోసం మాత్రమే పోలీస్‌స్టేషన్‌కు పిలిపించానని, ఆ విషయంలో అన్నదమ్ములు ఎదురెదురుగా గొడవపడుతుండడంతో వారిని వారించుకుంటూ కూర్చోమని చెప్పగా అనుకోకుండా సూర్య సృహ కోల్పోయి పడిపోవడంతో ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించామన్నారు. అయితే హాస్పిటల్‌లో వైద్యులు బీపీ పరిశీలిస్తుండగా సూర్య నాకు హార్ట్‌ఎటాక్ వచ్చిందని, దీంతో అతను చనిపోయాడని తెలిపారు.అంతేగాని తాను కొట్టడం వల్ల సూర్యనాయక్ చనిపోయాడని చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేదన్నారు.

ఇక రాజకీయాలు ఉండవు... అభివృద్ధి, సంక్షేమం వైపు దృష్టి

నవతెలంగాణ-నకిరేకల్

ఇక నుండి నియోజకవర్గంలో రాజకీయాలకు తావు లేదని, భవిష్యత్తు అంతా నకిరేకల్ అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించనున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షల పెంపు పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ. 5 లక్షల నుండి రూ. పది లక్షలకు పెంపు పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ రెండు పథకాలను ప్రవేశ పెట్టడంతో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసం పెరిగిందన్నారు. నవంబర్ 30న ఎన్నికలు, ఈ నెల 3 న ఫలితాల ప్రకటన తర్వాత ఇక రాజకీయాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో



శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్, ఇండస్ట్రియల్ జీఎం కోటేశ్వరరావు, డిఎంహెచ్వో డాక్టర్ కొండలరావు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీపీలు బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, జెల్లా ముత్తిలింగం, మునిసిపల్ చైర్మన్లు రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కమిషనర్ బాలాజీ, ఓగోడు, కట్టంగూర్, కేతేపల్లి వైద్యాధికారులు యోగస్వి , శ్వేత, అర్చన, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని గోపాలపురం గ్రామంలో కొండేటి వెంకటయ్య పార్వతమ్మల ఇళ్లు సోమవారం రోజు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో ఉన్న వంట గ్యాస్ పేలి ఇల్లు దగ్ధమైంది.ఈఘటనలో ఇంట్లోని రూ.2లక్షల నగదు, బంగారు బియ్యం కాలిబూడిదయ్యాయి.సుమారు రూ.4 లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

ఆటో బోల్తా వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మర్రిగూడ



ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మర్రిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మాల్ మార్కెట్ కు చెందిన యాదగిరి భాను ప్రసాద్, బాలస్వామి బిస్కెట్ల వ్యాపారం నిమిత్తం ఆటోలో మాల్ నుండి శివన్నగూడ గ్రామానికి సరుకును తీసుకెళ్తుండగా మండలంలోని రాజపేట తండా గ్రామ సమీపానికి రాగానే ఒక్కసారిగా ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టడం జరిగింది.ఈ ఘటనలో ఆటో నడుపుతున్న భాను ప్రసాద్ కుడి చేయి ఆటో కింద పడడంతో కుడి చేతి మూడు వేళ్ళు తెగిపోవడం జరిగిందని,అత్యవసర చికిత్స నిమిత్తం భానుప్రసాద్‌ను హైదరాబాద్ ఆస్పత్రికి తరలించి ఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై కే. రంగారెడ్డి తెలిపారు.

సీఎం రేవంత్ కు శుభాకాంక్షలు తెలిపిన వల్లభ్

నవతెలంగాణ-నిడమనూరు



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సోమవారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ యడవల్లి వల్లభ్‌రెడ్డి హైదరాబాదులోని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నివాసంలో కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను నమ్మి ప్రభుత్వ ఏర్పాటుకు అండగా నిలిచిన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఆరు గ్యారెంటీల పథకాలను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఇప్పటికే మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు 10 లక్షల రూపాయల వైద్య సౌకర్యం కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు.

ఆర్థికసాయం అందజేసిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని మహమ్మదాపురం గ్రామానికి చెందిన గోగు లింగయ్య కొన్ని రోజులుగా కాలు సమస్యతో ఇబ్బంది పడుతుండడంతో వైద్యులు కాలు తొలగించారు. విషయం తెలుసుకున్న నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వరరెడ్డి బాధితున్ని సోమవారం పరామర్శించి, మనోధైర్యం కల్పించి రూ. 10 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయనతో పాటుగా గ్రామ సర్పంచ్ మలిగిరెడ్డి చంద్రారెడ్డి, కేశమల్ల ప్రవీణ్ ,రఘుపతి, వల్లపు శివ, ఆంజనేయులు ,యాదయ్య, ఎల్లయ్య, వెంకటయ్య ,కటికం శ్రీను, పూల లింగయ్య, చంద్రమౌళి ఉన్నారు.

నేనావత్ సూర్య నాయక్ మృతి చాల బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని పాలెం తండా చెందిన నేనావత్ సూర్యనాయక్ మృతి బాధాకరమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సోమవారం పాలెంతండాలో సూర్యనాయక్ మృత దేహానికి మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పూలమాలలేసి నివాళు లర్పించారు. అనంతరం నేనావత్ సూర్యనాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య నాయక్ మృతి బీఆర్ఎస్‌కు తీరనిలోటన్నారు.పార్టీ పరంగా అండగా ఉంటామన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, మండలఅధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, కొండమల్లేపల్లి ప్రధాన కార్యదర్శి పసునూరి యుగంధర్‌రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు చందర్‌నాయక్,ముద్దం జోగయ్య,బాదేపల్లి నిరంజన్, కేతావత్ జగన్ నాయక్,సిమర్ల శ్రీను యాదవ్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన యువజన నాయకులు

నవతెలంగాణ-చింతపల్లి



దేవరకొండ శాసనసభ్యులు నేనావతు బాలు నాయక్ ను చింతపల్లి మండలంలోని సాయి రెడ్డి గూడెం కి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ కేశగోని రవీంద్ర గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చాట మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడిందని నియంత పరిపాలన ప్రజలు ఓటు హక్కుతో స్వస్తి చెప్పారని వారన్నారు. దేవరకొండ నియోజకవర్గం లోఅన్ని మండలాల అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోని జరిగిందని వారు అన్నారు. ప్రతి కార్యకర్తకు నాయకులకు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అండగా ఉంటారని వారు తెలిపారు 6 గ్యారంటీ లు అమలు చేస్తుందని వారన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేశగోని రవీంద్ర గౌడ్, యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాటు మహేష్ యాదవ్, సాటు బాలయ్య కేశగోని మహేష్, బుల్లెదు మహేష్, మునుకుట్ల శ్రీశైలం, గాడుదుల వెంకటేష్మాధగోని రాకేష్, యాచారం సత్యనారాయణ, గణేష్ శంకర్ తదితరులు ఉన్నారు.

ఐఎన్‌టీయూసీ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ఐఎన్టీయూసీ నకిరేకల్ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బిక్షం, ప్రధాన కార్యదర్శి విశ్వనాధుల నర్సింహచారీ, జిల్లా నాయకులు కర్ణకర్ రెడ్డి, రవీందర్, శ్రీను ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
మంగళవారం | డిసెంబర్ 12, 2023 | www.navatelangana.com

కోదాడ ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డిని కాంగ్రెస్ హుజూర్‌నగర్ నాయకులు పోతుల జ్ఞానయ్య, దగ్గుపాటి బాబురావు, పాశం కోటమ్మ, గొట్టేముక్కుల రాములు సోమవారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పద్మావతిరెడ్డి మాట్లాడుతూ కోదాడలో తన గెలుపునకు, హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గెలుపునకు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు హామీ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు నియోజక వర్గాలలో కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా అధికారులను సమావేశ పరచి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్,డిఆర్డి ఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా

- సంఘటనా స్థలాన్ని సందర్శించిన ఆర్డీఓ,డీఎస్పీ
- మృతుని కుటుంబానికి ఐదెకరాల ప్రభుత్వభూమి, కుటుంబంలోకి ఒకరికి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం

నవతెలంగాణ-చింతపల్లి

అన్నదమ్ముల భూమి విషయంలో చేయి చేసుకున్న ఎస్సై స్పృహ కోల్పోయి మృతి



చెందిన సూర్య(55) ఆదివారం అర్ధరాత్రి దేవరకొండ ప్రభుత్వాస్పత్రిలోనే మార్చురి రూమ్‌లో ఉంచి సోమవారం ఉదయకాల సమయంలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతుని స్వగ్రామమైన చింతపల్లి మండలంలోని పాలెంతండా గ్రామానికి చెందిన తన ఇంటికి నేనావత్ సూర్యనాయక్ మృతదేహాన్ని తీసుకెళ్లారు. శవాన్ని ఇంటి ముందు ఉంచి కుటుంబసభ్యులు, బంధువులు ధర్నా నిర్వహించారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సైని సర్వీసు నుంచి రిమూవ్ చేసి మృతుని కుటుంబ సభ్యులకు నష్టపరిహారాన్ని చెల్లించి, ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. 200 మంది పోలీసు బలగాలతో.. స్పెషల్ ఫోర్స్ అధికారులతో మృతుని స్వగ్రామాన్ని చుట్టుముట్టారు. అన్ని దార్లల్లో పోలీసులు పహారా నిర్వహించారు. పోలీసులు పటిష్టమైన బందోబస్తును నిర్వహించారు. ఐదుగురుసీఐలు, 100 మంది పోలీసులతో ఎలాంటి ఆటంకం జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఉమెన్ రైట్స్ అధికారులు కూడా పాల్యం తండాకు చేరుకొని చనిపోయిన వివరాలను తెలుసుకుంటున్నారు. సంఘటనా స్థలాన్ని డీఎస్పీ గిరిబాబు, ఆర్డీఓ శ్రీరాములు,సందర్శించారు. మృతుని కుటుంబానికి ఐదెకరాల ప్రభుత్వభూమి, కుటుంబంలో ఒకరికి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విమర్శించారు. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబసభ్యులు, బంధువులు,బీఎస్పీ రాష్ట్ర నాయకులు వెంకటేశ్‌చౌహాన్ పాల్గొన్నారు.

పార్టీ మారడం లేదు.. ఆ అవసరం లేదు

- ప్రభుత్వానికి కావాల్సిన సూచనలు అందిస్తాం
- బీఆర్ఎస్ కూడా ప్రజలు ఎందుకు వ్యతిరేకించారో విశ్లేషణ చేసుకుంటుంది
- చిట్‌చాట్ లో శాసనమండలి చైర్మెన్‌గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తాను పార్టీ మారుతున్నట్టు సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరుగుతుందని, తాను పార్టీ మారడం లేదని, పార్టీ మారాల్సిన అవసరం కూడా తనకు లేదని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగబద్ధమైన శాసన మండలిచైర్మెన్‌పదవీలో ఉన్న తనకు ఏ పార్టీతో సంబంధం లేదన్నారు. చట్టబద్ధంగా తన కర్తవ్యాన్ని నిర్వహిస్తానన్నారు. మా సంపూర్ణ సహకారం ప్రభుత్వానికి ఉందన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలోచిట్ చాట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి అవసరం అయిన సలహాలు, సూచనలు అందిస్తామన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం కూడా సాధ్య అసాధ్యలను బేరీజు వేసుకోవాలన్నారు. ఏమి అమలు చేయగలుగుతాం, ఏమి అమలు చేయలం అనేది సరిగ్గా ఒక అంచనాకు రావాలన్నారు. ప్రజలకు వాస్తవ పరిస్థితి వివరించి పథకాలు అమలు చేయాలన్నారు. వాస్తవం చెబితే ప్రజలు తప్పకుండా అర్థం చేసుకొంటారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం కూడా ఎందుకు ప్రజలు వ్యతిరేకంగా తీర్పును ఇచ్చారు అనేది విశ్లేషన చేసుకొంటుందన్నారు. కేసీఆర్ పట్ల ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకత లేదన్నిరు. ఆయన పట్ల ప్రజలకు ప్రేమ, విశ్వాసం అలాగే ఉన్నాయన్నారు. కేసీఆర్ రావాలి.. మా ఎమ్మెల్యే పోవాలి అనే విధంగా ప్రజలు ఓట్లు వేశారనే ది తన అభిప్రాయమని పేర్కొన్నారు. కొన్ని స్థానాల్లో అభ్యర్థులను మార్చితే మళ్ళీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వచ్చేదన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు నమ్మి ప్రజలు ఓట్లు వేశారని అనుకోవడం లేదన్నారు. జీహెచ్ఎంసి పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కేటీఆర్ పని తీరుకు ఓట్లు పడ్డాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమన్నారు. అధికారం అనేది ఎవ్వరికి శాశ్వతంగా ఉండదన్నారు. మంత్రులు చేస్తున్న కామెంట్స్ పేపర్ లలో చూసా. విమర్శలకు, ప్రతి విమర్శలకు ఇప్పుడు సమయం కాదు. పెండింగ్ పనులను పూర్తి చేస్తూ , పక్క కార్యచరణతో వాళ్ళు పని చేసికుంటు వెళ్ళాలని సూచించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు రెండు మంత్రి పదవులు రావడం సంతోషకరమన్నారు. ఇద్దరు మంత్రులు కూడా జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నాను. జిల్లాలో ఇరిగేషన్ పనులు చాలా పెండింగ్ లో ఉన్నాయన్నారు.. మంత్రి సమయం ఇస్తే త్వరలోనే రివ్యూ పెట్టాలని అడుగుతున్నా. రివ్యూలో నేను కూడా పాల్గొంటానని తెలిపారు. జిల్లాలో రహదారుల అభివృద్ధి కి వెంకట్ రెడ్డి పని చేస్తారని నమ్మకం ఉందన్నారు. కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా బయటకు రావాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- శాఖల వారీగా దరఖాస్తులపై విచారణ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు వెబెక్స్ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్‌హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వెబెక్స్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డితో కలిసి ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 18 దరఖాస్తులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు వివిధ ప్రజావాణిలో వచ్చిన 105 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించాలన్నారు. నూతన ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమానికి కూడా తమ సమస్యలపై ప్రజలు దరఖాస్తు చేసుకుంటారని, అధికారులు తమ శాఖకు చెందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ డివిజన్ల వారీగా భూ సమస్యలను ఆర్డీవోలతో, తహసీల్దార్లతో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని, ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులు ఏ కారణం వలన పరిష్కరించలేకపోయామో ఆ విషయాన్ని కూడా ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను



ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్, జెడ్పీ సీఈఓ సురేష్, వివిధశాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఆలేరును నెంబర్‌వన్‌గా అభివృద్ధి చేస్తా



- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్రంలోనే ఆలేరుని అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం పట్టణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు గ్యారెంటీ పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ డివిజన్ ఏర్పాటుతోపాటు, అండర్పాస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేస్తానని, మౌలిక వసతుల ఏర్పాటు కృషి చేస్తానన్నారు. పేరుకుపోయిన పనుల పూర్తికి ప్రణాళిక బద్ధంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆరోగ్య శ్రీ లో ఉన్న 5లక్షలు నుండి 10లక్షలకు పెంపును బ్రోచర్స్ ఆవిష్కరించారు. అనంతరం మహాలక్ష్మి పథకం లో ఉన్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని జెండా ఊపి ప్రారంభించారు..మహిళలతో కలసి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రయాణ ప్రాంగణం వరకు బస్సు లో ప్రయాణం చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మొత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎ సంజీవరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్లు వస్పరి శంకరయ్య ఎరుకల సుధా ఎమేందర్ గౌడ్, ఎంపీపీ గంధం వల్ల అశోక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి,పి ఏ సి ఎస్ డైరెక్టర్ కే సాగర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఆకవరం మోహన్ రావు, సందుల సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వరరాజు, ఏజాజు, శ్రీకాంత్, కె అజయ్, ఎమ్ శ్రీకాంత్, పి రమేష్, కే లోకేష్, కే భాస్కర్, బాలయ్య, బాబా, ఉప్పలయ్య, పాము అనిత, శ్రీలత, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, కంట్రోలర్ సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఫర్నిచర్ సామగ్రి తరలింపు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంతా ఖాళీ చెత్తా చెదారం తప్ప. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ ఎమ్మెల్యే, అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ ఆర్ చేతిలో ఓటమి చవి చూసిన అనంతరం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఈ నెల 7న ఖాళీ చేశారు. కార్యాలయంలో కొన్ని ట్యూబ్ లైట్లు, బల్బులు తప్ప ఫర్నీచర్ మొత్తం, సోఫా, మంచాలు కంచాలు, ఏసీలు తీసుకెళ్లారు. వారు వెళ్లిన తర్వాత క్యాంపు కార్యాలయ భవనం నిర్వహణ బాధ్యులమని రిపేర్ చేద్దామని వచ్చిన ఆర్ అండ్ బి ఎఈ రాంబాబు రెండు ఏసిలు లేక పోవడంతో వెంటనే అప్పటి ఎమ్మెల్యే అనుచరులకు ఫోన్ చేయడంతో ఆ రెండు ఏసిలు తీసుకు వచ్చారు. కార్యాలయ మరమ్మతులు, కలరింగ్ చేసేందుకు ఆర్ అండ్ బి ఎఇతో వచ్చిన కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ



సాధారణంగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్మాణంతో పాటు మౌళిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. కంప్యూటర్లు, వాటిని ఆపరేట్ చేసే వారికి కుర్చీలు, టేబుల్, ఎమ్మెల్యే కూర్చునేందుకు కుర్చీ, టేబుల్, ఆయన ముందు కూర్చునే వారికి కుర్చీలు, సమావేశ మందిరంలో డయాస్, కు సదస్సులు కూర్చోడానికి కుర్చీలు, సందర్శకులు వేచి చూసేందుకు ఫర్నీచర్, కార్యాలయమంటే హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఉండే సౌకర్యాలు కల్పించాలి. మరీ అప్పటి ప్రభుత్వం కల్పించ లేదా ఒక్క సామాను లేకపోవడానికి కారణాలు ఏమిటని ప్రశ్నించారు. కార్యాలయంలో వంట సామాగ్రి, మంచాలు, అన్ని లేకుండా పోయాయి. ప్రభుత్వ విద్యా, పశుసంవర్ధక శాఖలలోనే ఫైల్స్ చోరీకి ఇదెంతా అని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.



ఎమ్మెల్యే రామచందర్‌నాయక్‌కు ఘనసన్మానం

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట కు చెందిన డాక్టర్ రామచందర్ నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే గా గెలిచిన సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారంస్థానిక శ్రీ శివసాయి హాస్పిటల్‌లో రామచందర్ నాయక్ మొదటిసారిగా పట్టణానికి వచ్చిన సందర్భంగా శనగాని రాంబాబుగౌడ్ ఆధ్వర్యంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రెటరీ వైఎల్ఎన్.గౌడ్,ముస్లిం మైనార్టీ నాయకులు సాజిద్‌ఖాన్, ఎల్గూరి రవి, గుడగుంట్ల గోవర్ధన్, కల్యాణ్,చోటు, గోపి,లాలునాయక్, శివ, అనంతులమల్లయ్య, వెంకన్నగౌడ్, ఎస్.రాములు, ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

- అండగా ఉంటానని హామీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని మహ్మదాపురం లాలొసింగ్‌తండాకు చెందిన బానోతు ఐశ్వర్య బీఎస్సీ నర్సింగ్‌కు గాను ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించగా, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇతర ఖర్చులు భరించలేని స్థితిలో ఉండగా విషయాన్ని దీంతో అక్కడి స్థానిక నాయకుల ద్వారా విషయాన్ని ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి తెలుసుకున్నారు. ఐశ్వర్య విద్య పూర్తయ్యే వరకు అండగా ఉంటానని కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు. అనంతరం ఆర్థికసాయం అందజేశారు.

నేటినుండి గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

- వెట్టిచాకిరితో మగ్గుతున్న గ్రామీణ తపాలాఉద్యోగులు
- గ్రామాల్లో నిలిచిపోనున్న తపాలా సేవలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

150 ఏండ్ల చరిత్ర కలిగిన తపాలా ఉద్యోగులు వెట్టిచాకిరితో మగ్గుతున్నారు. కాగా తమ సమస్యల సాధనకై గ్రామీణ తపాలా ఉద్యోగులు నేటి నుండి సమ్మె సైరన్ మోగించారు. ఈ సమ్మెతో గ్రామీణ ప్రాంతాల్లోని బ్రాంచి తపాలా కార్యాలయాలు మూతపడనున్నాయి. దేశవ్యాప్తంగా 2 లక్షలా 50 వేల మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. డివిజన్ స్థాయిలో 317 బ్రాంచ్ పోస్టాఫీసులో పనిచేస్తున్న 520 మంది 100శాతం ఈ సమ్మెలో పాల్గొననున్నారు. ఈ సమ్మె ద్వారా గ్రామీణ ప్రజలకు తపాలాసేవలు నిలిచిపోనున్నాయి. చాలీచాలని వేతనాలతో అటు అధికారుల టార్గెట్లతో సతమతమవుతున్నారు. అతి తక్కువ వేతనంతో కుటుంబాలను సాకలేని పరిస్థితిలో తమకోసం ఏర్పాటుచేసిన కమలేష్ చంద్ర కమిటీ సానుకూల సిఫారసులను అమలు చేయాలని 1977లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని ఎన్నిసార్లు ఆందోళన చేసిన పోస్టల్ శాఖ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పార్లమెంట్ శీతాకాల సమయంలోనైనా తమ గోడును కేంద్ర ప్రభుత్వం వింటుందని ఏజీడిఎస్యు, ఎన్యుజీడీఎస్‌యూ యూనియన్లు పీజేఏసీఏగా ఏర్పడి ఈ సమ్మెకు సన్నద్ధమైనట్లు గత నెలలోనే తపాలా శాఖ డీజీ, పోస్టల్ సెక్రెటరీకి కేంద్ర సర్కిల్ నాయకులు సమ్మె నోటీసు అందించారు. అయినప్పటికీ పోస్టల్ శాఖను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అనివార్యంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆయా యూనియన్ల నాయకులు తెలిపారు. రూల్ 3 ఏ ప్రకారం రోజుకు నాలుగు నుండి ఐదు గంటల పని దినాలు కల్పిస్తూ విధులు మాత్రం 8 నుంచి 10 గంటలు చేయించుకుంటున్నారని అలా కాకుండా ఎనిమిది గంటల పని దినాన్ని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా అందించి అన్ని రకాల ప్రయోజనాలు కల్పించాలని, కమలేష్ చంద్ర కమిటీ సిఫారసు చేసిన సీనియర్ గ్రామీణ తపాల ఉద్యోగులకు 12, 24, 36సంవత్సరాల సర్వీస్ కలిగినవారికి అదనపు ఇంక్రిమెంట్లు అందించాలని, ఉద్యోగితోపాటు కుటుంబాలకు ఆరోగ్యపరంగా హెల్త్ కార్డు అందించి వైద్య సౌకర్యం కల్పించాలని,రిటైర్డ్ అయ్యే ఉద్యోగులకు ఐదు లక్షల గ్రాడ్యుటీ, రూ.ఐదు లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్, 180 రోజుల సెలవు దినాలను నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలని, బిజినెస్ టార్గెట్ల పేరుతో అధికారులు వేధింపులను తొలగించాలని, కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సు చేసిన బంచింగ్ అమలు చేయాలని, ఇన్సెంటివ్ కమిషన్ పద్ధతి రద్దు చేసి ప్రతి పనిని వర్క్ లోడ్ లోకి తీసుకోవాలని, ప్రతి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో సేవలను అభివృద్ధి చేయడం కోసం మొబైల్ డివైజ్‌లు ఉపసంహరించి లాప్టాప్‌లు ప్రింటర్లు మరియు బ్రాడ్బ్యాండ్ నెట్‌వర్క్ అన్ని బ్రాంచి ఆఫీసులకు కల్పించాలనే డిమాండ్లతో సమ్మె చేపట్టామని యూనియన్ నాయకులు తెలిపారు.

న్యాయమైన డిమాండ్ల సాధనకే సమ్మె
సూర్యాపేటపీజేసీఏ కన్వీనర్ నాగరాజు



గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల కోసమే నిరవధిక చేపట్టడం జరిగింది. గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పర్మినెంట్ చేయాలని గత ఆగస్టు 8న డివిజన్ స్థాయిలో ఒకరోజు, సెప్టెంబర్ 12న సర్కిల్ స్థాయిలో ఒకరోజు, ప్రధాన కార్యాలయ వద్ద నిరసన తెలిపి అక్టోబర్ 4న ఒక్కరోజుసమ్మె చేపట్టారు. అయినప్పటికీ ప్రభుత్వం కానీ పోస్టల్ శాఖ కానీ గ్రామీణ తపాలాఉద్యోగుల సమస్యలు పట్టించుకోకపోవడంతో అనివార్యంగా నిరవధికసమ్మె చేపట్టారు. ఈ సమ్మెలో డివిజన్ స్థాయిలో 317 బ్రాంచ్ కార్యాలయాలాయలోని 520 మంది గ్రామీణ తపాలాఉద్యోగులు పాల్గొంటున్నారు ప్రజలు తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా సేవ కోసం వచ్చా... ప్రజలకు సేవచేస్తా..

- మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



తాను ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసుకుంటూ వారికి అండగా ఉంటూ నిరంతరం వారి సమస్యల కోసం పోరాడుతానని హుజూర్నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఈ ప్రాంతం వదిలి ఎక్కడికి వెళ్లనని ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని ప్రజా తీర్పును గౌరవిస్తామన్నారు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలన్నారు. అంతేకాకుండా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కార్యకర్తలు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. తాను వారికి పూర్తిస్థాయిలో అండగా ఉంటామన్నారు. ఈ ప్రాంతంలో ప్రారంభించిన నీటిపారుదలకు సంబంధించిన పనులన్నీ పూర్తి చేయాలన్నారు.